
# రాంబాబు కలలు




నండూరి పార్థసారథి

జనవరి 2:

రాత్రి ప్రధాని నెహ్రూగారు కల్లో కొచ్చారు. మోటారు సైకిలుమీద పార్లమెంటు భవనానికి పోతున్నాట్ట. మంచి పోజులో తొక్కాడు సైకిలు. దార్లో ఆయనకి కృశ్చేవ్ కనిపిస్తే వెనక కూచోబెట్టుకున్నాట్ట. అలా వాళ్ళిద్దరూ కొంతదూరం పోయాక చూస్తే, కృశ్చేవ్ గారు రాజేంద్రప్రసాదుగారుగా మారిపోయారు. ఇంకాసేపయ్యాక చూస్తే, అసలు ఆ మోటారు సైకిలుమీద పోతున్నది నెహ్రూ కాదు. రాజెన్ బాబూ కాదు. నేనూ, వర్లక్ష్మీ. అలా మేము పార్లమెంటు భవనం పక్కనుంచి మలుపు తిరిగేసరికి బెజవాడ కనకదుర్గ గుడి వచ్చింది. ఇక్కడ పూజ చేస్తూ కూచుంటే సినిమా దాటిపోతుందని వందమైళ్ళలో పోనిచ్చాను మోటారు సైకిలు. దుర్గగుడికీ, హుస్సేన్ సాగర్ టాంక్ బండ్ కీ ఫర్లాంగుకూడా లేదు. టాంక్ బండ్ దాటి లిబర్టీ టాకీసుకు వచ్చేసరికి అది తాజ్ మహల్ హోటలుగా మారిపోయింది. వెళ్ళి ఐదు రూపాయలు తిన్నాం. ఏమిటో కలలకి అర్థం వుండదు కదా:

జనవరి 14 :


రాత్రి ఎదురింటివాళ్ళింటో పెళ్ళి జరిగింది. రాత్రి పన్నెండుదాకా సినిమా రికార్డులు దంచేశారు. తల పగిలిపోయింది వినలేక. ఇంకో పక్క కిందవాటాలో ఇంటాయన చంటిపిల్లాడి ఏడుపు. వీటి తరవాత పెళ్ళి బాంసు: అబ్బబ్బ: ఇంత సౌండ్ స్లీప్ నా




జన్మలో ఎప్పుడూపోలేదు. ఎప్పుడో తెల్లవారు ఝామున నాలుగ్గంటలకి నిద్రపట్టింది. కల కూడా వచ్చింది. అసలు ఇందాకటించీ జరిగింది నా పెళ్ళేట. పెళ్ళికూతురు ఎవతోమరి: మంగళ సూత్రం కట్టబోతుంటే ఎవరో తుమ్మారు. ఉలిక్కిపడి లేచాను. భాస్కరావే తుమ్మింది. పెళ్ళిసీను కల్లోకి రావడం అశుభం అన్నాడు అతను. అతన్నోట్నుంచి వచ్చేవన్నీ అపశకునాలే.

జనవరి 19 :

నాన్నగారు లంగోటీ బిగించి కాచిగూడా ప్రకృతి ఆశ్రమంలో బస్కీలు, దండీలు తీస్తున్నట్టు కలవచ్చింది. నేనూ అక్కడే వున్నాను. 'జై వీరహనుమాన్' 'లంబోదరాయనమః' అని నినాదాలు చేస్తున్నాను. నేను



కూడా అంగోటీ బిగించాను. కండ ు బాగా వున్నాయి. ఛాతీ తేలిగ్గా నలభై అ ంగుళాలుం టుంది. ఒక గడ్డం ఆయన వచ్చి మంత్రం ఉపదేశించాడు. ఆ మంత్రం చ్చరించి గట్టిగా వూపిరి పీల్చేసరికి ఛాతీ పెరిగి యింది. మనిషిని బాగా పొడుగైపోయాను. 'హ నుమాన్ పాతాళవిజయం' సినిమాలో హ నుంతుడి లాగా పెరిగిపోయాను. తరవాత ఎ క్కి నేను



కనిపించలేదు. హనుమంతులవా ి కనిపిం చారు. బహుశ నేనే ఆయనగా మ రిపోయి వుంటాను. చేతిలో గదవుంది. ఆ కాశంలో ఎగిరిపోతున్నాను. తోక కూడా వుం కింద హైదరాబాదంతా బొమ్మరిల్లులా వు .

'ఆంజనేయులువారిమీద నీకుగ మూఢ భక్తికి నిదర్శనం' అన్నాడు భా స్క్రరావు. 'భక్తి కాదు' ఏం కాదు. సినిమా హను మంతుడి కున్నంత పర్సనాల్టీ వాలనీ, ఆకాశంలో ఎగిరే శక్తి వుండాలనీ కోరిక' అన్నాడు సారధి.

జనవరి 28 :

వర్లక్ష్మిని ముందు కూచో ెట్టుకుని పత్తర్‌గట్టీలో చార్‌మినార్ దగ్గ ర సైకిలు తొక్కుతున్నట్టూ, మంచి పోజులో సిగరెట్ తాగుతున్నట్టూ రాత్రి కలొచ్చింది. తర్వాత ఎగ్జిబిషన్‌లో పీచుమిఠాయి తిన్న కలొ చ్చింది. ఈ సంగతి భాస్కర్రావు చెబితే అతను 'నీ కొచ్చేవన్నీ దిక్కుమా ల కలలే నోయ్!' అన్నాడు. తనకి ప్రే య సితో



మబ్బుల్లో విహరిస్తున్నట్టూ, హంసలు ఆడు తున్నట్టూ, జలతరంగిణి వాయిస్తున్నట్టూ కల్లొస్తాయిట. అన్నీ కోతలు: ఎంత భావకవి అయితేమాత్రం మరీ అటువంటి కలలొ స్తాయా బడాయిగానీ: అయినా, నా కలలు సిగ్గు చేటు అయినవేం కాదు. ఆ మాటకొస్తే అసలు భాస్కర్రావు కలలే అసంభవమైనవి. నేను వర్లక్ష్మితో చార్మినార్‌దగ్గర సైకిలు షికార్లు కొట్టడం అసాధ్యంకాదు. కాని అతను తన జన్మలో మబ్బుల్లో విహరించలేడు. పైగా అతనిది గార్ధభస్వరం. అతను జలతరంగిణి వాయించడం ఏమిటి? (సప్రెస్డ్ డిజైర్ కాబోలు). ఆ కల సారథికి వచ్చినా కాస్త అందంచందం. సారథికి ఒకరోజు ఎవరితోనో కత్తియుద్ధం చేస్తున్నట్టు కలొచ్చిందిట. ఎవరి తోనూ చెప్పద్దని రహస్యంగా చెప్పాడు. ఇది సప్రెస్డ్ డిజైరే. (అణచివేయబడిన వాంఛ) ఎందుకంటే అతను సన్నగా, దొక్కులా వుంటాడు గెడవాసంలా.



జనవరి 30:

రాత్రి వినాయకుడు కల్లోకొచ్చి వీపు గోకాడు. ఎలిక లేదు. భయవేసి గావుకేక పెట్టాను. 'భయపడకు వత్సా!' అన్నాడు. 'గొప్పసైంటిష్టువౌతావుగాక!' అని తొండంతో దీవించాడు. కడుపు చెక్కలయ్యేట్టు నవ్వొ చ్చింది ఆయన్ని చూస్తే: ఆయన మొహం అట్టతో చేసినట్టుంది. జైవిఘ్నేశ్వర, జైలంబో దర! తెల్లారింతర్వాత సారథి అడిగాడు, 'రాత్రి గావుకేక పెట్టావు. తరవాత నవ్వావు. ఏంసంగతి?' అని.' కలవరించాడు దరిద్రుడు' అని చెప్పాడు భాస్కర్రావు.

ఫిబ్రవరి 5 :

రాత్రి మృత్యుదేవత రూపంలో వచ్చింది రాంబందో, లేకపోతే గబ్బిలమో- సరిగా తెలీ లేదు. అది నా తలపైన రెండు గజాల ఎత్తున వుండి రెక్కలాడిస్తోంది. రెక్కలాడించడం వల్ల గాలి వేసింది. అది గాలికాదుట. చీకటిట. భయంతో ఒళ్ళు బిగుసుకుపోయింది. చీకటి లాంటి ఆ గాలివల్ల కరెంటుషాక్ కొట్టినట్టుగా అనిపించింది. ఒంటికి కరెంటు ఎక్కించినట్టు బిగుసుకుపోతోంది. ఎలాగో బలం తెచ్చుకుని అక్కణ్ణించి పరిగెత్తడం ప్రారంభించాను. మృత్యువు వెంటనే తరుముకు వస్తోంది. మా వూరి శివాలయం గోడ మీదుగా పరిగెత్తాను. ఎంత పరిగెత్తినా గోడ పూర్తికావడం లేదు. ఎంత స్పీడుగా పరిగెత్తినా మృత్యువుకూ, నాకూ దూరం రెండు గజాలే వుంటోంది. కాస్తాగి చూస్తే అసలు కింద గోడలేదు. మరిందాకణ్ణించీ ఎలా పరిగెత్తుతున్నానో తెలీలేదు. వెనుక చూస్తే మృత్యువు పాముగా మారిపోయింది. ముందు చూస్తే హుస్సేన్ సాగర్. దాంటో ఈదుతూ పోయాను. పాము కూడా ఈత్తూ వస్తోంది. తరవాత నీళ్ళు అయి పోయి నేల వచ్చింది. గబుక్కున జ్ఞాపకం వచ్చి మెలికలు మెలికలుగా, వంకర టింకర్లుగా పరిగెత్తడం ప్రారంభించాను. కాళ్లు అడ్డంపడి చతికిల బడ్డాను. మళ్ళీ లేచి పరి గెత్తేసరికి కాలుజారి ఒక్కసారిగా దభేలుమని మైలు లోతుగల చీకటి అగాధంలోకి పడి పోయాను. భయవేసి గావుకేక పెట్టాను.



సారథి బుజం తట్టి లేపాడు. ఐదు నిమిషాల వరకు వణుకు తగ్గలేదు. నా కేక విని భాస్కర్రావు కూడా లేచాడు. కలవొచ్చిందని చెప్పాను. ఇహ ప్రారంభించాడు శాపనార్థాలూ, లెక్చర్లూ. 'నే చెబితే విన్నావూ, చామదుంపలకూర రాత్రిపూట తినకూడదయ్యా అంతే? ఉడకవిడికూడా చూసుకోకుం అదే పనిగా లగాయించేస్తే ఏమవుతుంది మరి? అరక్క అర్థమైన పీడకలలూ వస్తాయి' అన్నాడు. 'నీలో అణిగియున్న మరణ భయమే ఈ స్వప్నముగా ఆకృతి వినది' అన్నాడు సారథి.

ఫిబ్రవరి 13 :

పాటపాడుతూ బంజర్లను సాగుచేస్తున్నట్టు కలొచ్చింది. (ఆ పాట శ్రీ శ్రీ గారు రాసి వుంటారు. ఆ వూపు అలాగే వుంది) నాట్లు వేసే సీను. తలపాగా చుట్టాను. పంచ కట్టాను. యమ పోజులో వున్నాను. ఇంకా చాలంత మంది అమ్మాయిలూ, అబ్బాయిలు కూడా వున్నారు. అంతా కలిసి సహకార సేద్యం చేస్తున్నాము. నా మొహంలో కొద్దిగా హీరో నాగేశ్వరరావు పోలికలు కనిపించాయి. తరవాత కత్తియుద్ధం జరిగింది. ఎందుకో తెలీదు. నేను అమోఘంగా సాము చేశాను.

నాగేశ్వర్రావు వ్యవసాయం చేస్తుండగా చూశాను ఈ మధ్య ఏదో సినిమాలో ఈ కలని సారథి ఎనలైజు చేసి చెప్పాడు 'నీ



ఇంట్రస్టు సహకార సేద్యంమీదా కాదు. బంజర్లమీదా కాదు. పంచకట్టుకుని తలపాగా చుట్టుకుంటే నాగేశ్వర్రావంత అందంగా వుండాలనీ. సినిమాలోలాగా ఎవరైనా అమ్మాయి నిన్ను ప్రేమించాలనీ నీ కోరిక. అది అసంభవం కనుక కలలో నెరవేరింది' అని చెప్పాడు. బైటికైతే ఓర్చించి పారేశాను గానీ, నిజమే సుమా అనిపించింది. ఏ అమ్మాయిగానీ నన్ను ప్రేమించడం అసంభవమని సారథి తేల్చెయ్యడం మాత్రం ఇన్సల్టింగా వుంది.

ఫిబ్రవరి 19 :

ఎగ్జిబిషన్‌లో ఒకచోట అర్ధణా దొరికింది. కొంతదూరం పోయాక ఇంకోచోట అణా దొరికింది. తమాషాగా వుందే అని వెతకటం మొదలెట్టా. వెతుకుతున్నకొద్దీ బోళ్ళన్ని అర్ధణాలూ, అణాలూ, బేడలు దొరకటం మొదలెట్టాయి. అక్కడికి వచ్చేవాళ్ళంతా



వాటిని పారేసుకుంటారుట. అది మామూలేట. అసలు వాళ్ళకి అది లెక్కవుండదుట. డబ్బులతో జేబులు నిండిపోయాయి. ఇంకా బోళ్ళన్ని మిగిలిపోయాయి. ఎలాగాని విచారం వేసింది. తరవాత మావూళ్ళో వేపచెట్టు దగ్గర గొయ్యితీసి ఆ డబ్బుల్ని పాతిపెట్టాను. తర్వాత కల ఇంకేదో చాలావుంది. కానీ జ్ఞాపకం లేదు.

భాస్కర్రావు వ్యాఖ్యానం : 'నువ్వుపైకి అమాయకుడిలా కనిపిస్తావు కాని, చాలా దేవాంతకుడివి. నీలో పైకి కనిపించకుండా అణిగి మణిగి వుండిన ప్రబల ధనవాంఛే ఈ కలగా అవతరించింది. నీ నిజస్వరూపం ఇప్పుడుబైటపడింది.' అహ్హహ్హా అని విలన్‌లా నవ్వాడు భాస్కర్రావు. తరవాత పయోముఖ విషకుంభం, తేనె పూసిన కత్తి అనీ ఇంకేవేవో చాలా అన్నాడు. 'భాస్కర్రావు వట్టి క్రాక్!' అన్నాడు సారథి. నేను ఈ విషయంలో సారథితో ఏకీభవిస్తాను.



ఫిబ్రవరి 27 :

'పక్కింటి అమ్మాయి'లో సుబ్బారాయుడు రాత్రి కల్లోకొచ్చాడు. మేమిద్దరం బుజాల మీద చేతులు వేసుకుని మా వూళ్ళో కాలవ గట్టుమీదకి షికారెళ్ళాము. ఇద్దరం కాలవలో ఈతకొట్టాం. తరవాత తాటి తోపులోకెళ్ళి ముంజకాయలు కొట్టుకు తిన్నాం. అసలు మేమిద్దరం చాలా రోజుల్నుంచి స్నేహితులమేట. అతను సిగరెట్టు మాంచి పోజులో తాగుతాడు. బొమ్మల బుష్‌కోటు ఎర్రటిది వేసుకున్నాడు. నే కూడా అలాంటిది కుట్టించుకోవాలనుకున్నాను. అతను కర్నాటక సంగీతం నేర్చుకున్నాట్ట. నన్ను కూడా నేర్చుకోమన్నాడు. అమ్మాయిలకి సంగీతం అంటే భలే ఇష్టంట. తరవాత నేను పబ్లిగార్డెన్స్ రోడ్డుమీద చేతులొదిలిపెట్టి సైకిల్తొక్కుతున్నట్టు కలొచ్చింది. పక్కింటి అరవమ్మాయి (కోతి) కనిపించింది. ఎన్. సి. సి. డ్రస్సులో వుంది పోజుగా. ఆ అమ్మాయిలో కొద్దిగా ఆంజనేయులువారిపోలికలున్నాయి.

సుబ్బారాయుడు కల్లోకొచ్చిన సంగతి సారథికి, భాస్కర్రావుకి చెప్పలేదు. అసలే సుబ్బారాయుణ్ణని ఏడిపించేస్తున్నారు అందరూ. ఇది చెప్తే ఇహ బ్రతకనిస్తారా !

మార్చి 6 :


నిర్వచనోత్తర రామాయణంలోని సీతా పరిత్యాగం సీను కలలోకి వచ్చింది. నిర్జనారణ్య మధ్యంబున ఆ సీతామహాతల్లి కడు దీనయై దిక్కులు పిక్కటిల్ల విలపించుచున్నది. 'అన్నా లక్ష్మణా, మీ యన్న రఘురామునికిది



పాడియా:' అనుమన్నది. నేను అత్రి నిర్మల లోచనుత నైతిని. సమీపమందున్న గంగానదీ ఘట్టంబున వాల్మీకి సంధ్యవారు కొనుచున్నారు. అంతవరకే వచ్చింది కల. సీతమ్మవారు 'లక్ష్మణా: నే దేలనో నా దక్షిణ నేత్ర మదరుచున్నది. అక్కటా, ఏవి వాటిల్లునోకదా!' అన్న మాటలు చెవుల్లో గింగుర్లు మంటున్నాయి. ఆ అరణ్యం మా వూళ్ళో సీతారామయ్యగారింటి వెనకాతల వున్న డొంక - వాల్మీకి సంధ్య వార్చిన రేవు ఆ డొంకలో పాటిమట్టికోసం సీతారామయ్య గారు తీయించిన పెద్ద గొయ్యి. వానలకి దాన్నిండా నీళ్ళనిండి చెరువులా వుండేది. చిన్నప్పుడు మేం అక్కడ ఆడుకునేవాళ్ళం. ఇహనించి నా కలలని ఎవరికీ చెప్పదల్చుకో లేదు. వట్టి ఫూల్స్. సానుభూతితో అర్థం చేసుకోకుండా వూరికే నవ్వేస్తారు. నిన్న పొద్దున్నే తెలుగు మేష్టారు సీతా పరిత్యాగం పాఠం చెప్పారు. ఈ కల రావడానికి కారణం అదే అయుంటుంది.

మార్చి 14:

రాత్రి కృశ్చేవూ, కెన్నెడీ మల్ల యుద్ధానికి తయారవుతున్న కలొచ్చింది. ఇద్దరూ లంగోటీలు కట్టుకున్నారు. కెన్నెడీ పర్సనాల్టీ చాలా బావుంది కానీ, చురుకుదనం తక్కువ. కృశ్చేవ్ నవ్వుతూ కెన్నెడీపైన జోకులు వేస్తున్నాడు నాతో. కెన్నెడీమాత్రం ఎలాగైనా సరే కృశ్చేవ్‌ని ఓడించాలని దండీలు, బస్కీలు తీయడం ప్రారంభించాడు. ఇనప గదలు తిప్పాడు. పరిగెత్తాడు. చివరికి కుస్తీ ప్రారంభం కాకుండానే అలిసిపోయి రొప్పడం మొదలెట్టాడు. కృశ్చేవ్ విరగబడి నవ్వుతున్నాడు. మరి తరవాత వాళ్ళు కుస్తీ పట్టారో లేదో తెలీదు.




నేనీ మధ్య నా కలల్ని చెప్పటం లేదని భాస్కర్రావు దొంగచాటుగా నే న్లేనప్పుడు నా పెట్టెతీసి చదివాడు. నే నింటికి వచ్చేసరికి అతనూ, సారథీ పొట్టచెక్కలయ్యేట్టు నవ్వుతున్నారు. నాకు ఒళ్ళు మండిపోయింది. నేను సౌండ్ స్లీప్ అనేది తప్పు అర్థంలో రాశాట. అదీ వాళ్ళ నవ్వుకు కారణం. సౌండ్ అనగా శబ్దము. స్లీప్ అనగా నిద్ర. సౌండ్ స్లీప్ అనగా శబ్దముతో కూడినటువంటి నిద్ర. నవ్వటానికేముంది? చాలా సింపుల్ కదా. అది కాదుట, సౌండ్‌స్లీప్ అంటే గాఢనిద్రట. పూర్తిగా విరుద్ధమైన అర్థం. నిజమేనేమోగానీ, ఆంగ్లభాష ఎంత చచ్చుభాషో ఇవాళ నాకు తెలిసింది. అందుకే కాబోలు విశ్వనాథగారికి ఇంగ్లీషు అంటే అంత మంట.



మార్చి 19:

రాత్రి చార్మినార్ చిట్టచివరంతస్తులో ఎవరితోనో కత్తియుద్ధం చేసినట్టు కలొచ్చింది. రాజనాలతోనో, లేకపోతే బేతాళుడితోనో, హోరాహోరీగా యుద్ధం చేశాను. ఇంత యుద్ధం ఎప్పుడు నేర్చుకున్నానా అని నాకే ఆశ్చర్యం వేసింది. చాలాసార్లు నాకు కత్తిపోట్లు తగిలాయి కానీ, ఎందుకోమరి - మంట పుట్టలా. అలా కొంతసేపు యుద్ధం చేశాక ఆ పైగోపురంమీంచి జగదేక వీరుడిలా దభేలుమని కిందకి దూకాను. కింద నిర్జనారణ్యంలో గుర్రం నిలబడివుంది. దానిమీదకి దూకాను. బేతాళుడు కూడా అలాగే దూకాడు. తరవాత నావెంట పడ్డాడు. అమోఘంగా గుర్రపుస్వారీ చేశాను. ఆ గుర్రం తెల్లటిది. మధ్యలో నల్లమచ్చ వుంది. అది మాయాలోకం సినిమాలో శరాబందిరాజు (హీరో) ఎక్కిన గుర్రం.



మార్చి 26:

బియ్యే తప్పినట్టు కలొచ్చింది. గుండె అగిపోయినంత పనైంది. జీవితం మీద విరక్తి పుట్టింది. ఈ ప్రపంచంలో బతకడం దండగనిపించింది. సన్యాసం పుచ్చుకోవాలనుకున్నాను. పక్కింటి కోతి ప్యాసయింది. ఆ అమ్మాయి, వాళ్ళ చెల్లాయి, వాళ్ళ నాన్నగారు, వాళ్ళ బావ (గెడవాసంగాడు) కలసి మేడమీద బాల్కనీలో కూచుని పేపరు చూస్తున్నారు. కోతి నన్ను చూసి పకపకా నవ్వుతూ, వాళ్ళ నాన్నగారి తోనూ, బావగాడితోనూ ఏదో చెబుతోంది అరవంలో. 'రౌడీ వెధవ, తిక్క కుదిరింది' అని చెప్పి వుంటుంది. నేను తప్పిన సంగతి వాళ్ళ తమ్ముడు లడ్డూగాడు చెప్పివుంటాడు. నాకు తల కొట్టేసి నట్టయింది. ఏడుపు ఆగలేదు. 'అడ్డగాడిదలా తిరిగితే సరి' అన్నారు నాన్నగారు. 'హిమకిరణ్' పేరుతో కథలు రాయడం అనుకున్నావా బియ్యే అంటే?' అన్నాడు భాస్కర్రావు. ఎక్కెక్కి ఏడవటం మొదలెట్టాను. ఇంతలో సారథి నిద్ర లేపాడు. తెల్లారిపోయింది. కన్నీళ్ళతో చెంపలు తడిసిపోయాయి.

'కలలో ఏడ్వటం దౌర్భాగ్యుడి ల...ఇం' అన్నాడు భాస్కర్రావు. 'తెల్లారు ఝ...మున వచ్చిన కల నిజమవుతుంది. నువ్వు త...్టటం ఖాయం!' అన్నాడు. అతను మాట్లాడే ...న్నీ అవుతప్మాటకే. 'మొన్న వరల్డ్ ...స్టరీ పేవరు కొంచెం పాడుచేశావు కదూ! అ...మకే అలా కల వచ్చింది' అన్నాడు సారథి.

మార్చి 31 :

ఇంటాయన కూతురు రాణిని ప్రేమి...న్న ప్పటి సంఘటనలు కలలోకొచ్చాయి. ...స్టెప్ నంబర్ వన్' అంటూ కొబ్బరికాయ ...కొట్టి అమ్మాయి తమ్ముళ్ళ కిస్తున్నామట. (అ...ట్లో నేను అపక్వాహారుడిని). తరవాత ఆ...ంలకి బ్లేళ్ళూ, రబ్బర్లూ, తగరాలూ, 'వేరుసె...క్కాయలా ఇచ్చానట. దాని తరవాత రాణి పెళ్ళి సీను. నాన్నగారు బలవంతంగా లా...ళ్ళి నా చేత కూడా అక్షింతలు వేయిం...రారు. పెళ్ళంతా నా చుట్టూ మూగి 'తగరాలి...వ్?' అవి అడుగుతున్నారట. ఆ తరువాత ఇహ ఏడుపాగలేదు.

● అదంతా ఒక విషాదగాథ. మరచు...న్నా మరపురాని మధురబాధ. తీరని వ్యథ. చిత్ర వధ. (అన్ కాన్షస్'గా' అనగా, అప...క్రరక దశలో అప్పుడప్పుడూ ఇలా కవిత్వం ...నిస్తూ వుంటుంది).

షరా: కొన్ని విషాదకర సంఘట...నలను స్మృతిపథమునుండి తొలగించుటకు ...నము ప్రయత్నింతుము. కాని అది మనసున...గల అన్ కాన్షస్ అరయందు నిక్షిప్తమైం...ంది. కలలందు అనగా సబ్ కాన్షస్ దశ...ందు వెలికి వచ్చుచుండును. ఇంటాయన కూ...తురు పెళ్ళిసంఘటనను మరచిపోవుటకు ప్రయ త్నించగా అది పై విధముగా కలలోకొ...ంది. కలలను ఇప్పుడు నేనే స్వయంగా ...లైజు చేసుకోగల స్థితికి వచ్చితిని.



ఏప్రిల్ 4 :

అత్తయ్యగారింటి కెళ్ళినట్టూ, వరలక్ష్మి ఒక కత్తితో బ్రెడ్డును కోసి, దానికి జామ్‌రాసి వప్పుతూ నాకు ఇచ్చినట్టూ కల వచ్చింది. దీనికి భాస్కర్రావు చేసిన వ్యాఖ్యానం చూస్తే కడుపు చెక్కలయ్యేట్టు నవ్వొచ్చింది. ముందు, కలని కాయితంమీదరాశాడు. దాంటో బ్రెడ్డు, కత్తి, జామ్, ముక్కలు ముక్కలుగా కోయుట అనే పదాలకింద అండర్లైన్ చేశాడు.

తరవాత ఈ క్రింది విధంగా ఈక్వేషను వేశాడు.

బ్రెడ్డు = రాంబాబు జీవితం.

కత్తి = వరలక్ష్మి.

కత్తి + జామ్ = తేనెపూసిన కత్తి = వరలక్ష్మి.

ము.ము. కోయుట = జీవితమును ఛిన్నాభిన్నము చేయుట.

మొత్తం కల = రాంబాబు సంసారం.

సారాంశం : వైఫ్ ఈజ్ ఎ వైఫ్ టు కట్ ది లైఫ్.

తాత్పర్యం : తేనెపూసిన కత్తివంటి వరలక్ష్మిని చూసి మోసపోయి రాంబాబు బ్రెడ్డువంటి తన జీవితమును లేదా హృదయమును ఆమెకు అర్పించగా ఆమె దానిని ముక్కలు ముక్కలుగా ఛిన్నాభిన్నము చేసినది. పూర్వం ఒకసారి రాంబాబు 'వైఫ్ ఈజ్ ఎ నైఫ్ టు కట్ ది లైఫ్' (భార్య అనగా జీవితమును కోయు కత్తి) అని డైరీలో, రాసుకొన్నాడు. అతని మనస్సులో ఇప్పటికీ అణిగివున్న ఆ భావమే ఈ కలగా అక్రమించినది.

భాస్కర్రావుని చూస్తే జాలేస్తోంది. అతనికి కొంచెం పిచ్చెక్కిందని నాకు అనుమానంగా వుంది. ముక్కుపచ్చలారని ఈ యువకునికి ఆ గతి పట్టుట చాలా విషాదకరం. రోజూ అడ్డమైన వాళ్ళకి సైకో ఎనాలసిస్సు చేస్తున్నాడు. ఇంకా థాట్ రీడింగ్, టెలిపతీ కూడా ప్రాక్టీసు చేస్తున్నాడు. □□□



● రష్యాలో వుంటున్న ఆంధ్రుడొకాయన కాలువగట్టున షికారు పోతూ కాలుజారి నీళ్ళల్లో పడ్డాడు. కంగారుపడి, నీళ్ళు మింగుతూ మాతృభాషలో "బాబోవ్ ! నాయనోవ్ ! చచ్చానోవ్ !" అని కేకలెయ్య సాగాడు. ఆ దారినపోయే ముగ్గురు మనుషులు వెంటనే నీళ్ళలోదూకి అతన్ని రక్షించారు. అతడు తేరుకున్నాక వాళ్ళు "అది సరేగాని, మా పేర్లు మీకెలా తెలిశాయండీ!" అని అడిగారు.

—కె. రామచంద్రరావు, వాల్తేరు.

● భర్తతో భార్య :— "అలా వృథాగా నల్లులకి, దోమలకి తగలెయ్యకపోతే, చక్కగా సైనికులకి రక్తదానం చెయ్యరాదుటండీ!"

—ఎ. వి. రంగయ్య, గుంతకల్లు.